

# పంజరం

విన్నకోట సుశీలాదేవి

12—5—82

పెద్దగా అరుపులు వినిపించాయి!

వరండాలో స్తంభాని కానుకొని నిలబడ్డ నీరజ ఉలిక్కిపడి తలెత్తి చూసింది.

తమ ఇంటి కెదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎవరో పిల్లలు ఆడుకుంటున్నారు.

మధ్య మధ్య నవ్వుతున్నారు.

అరుస్తున్నారు.

వాళ్ళను చూసి అసూయపడింది నీరజ.

ఆ పిల్లలకు ఏ చీకూ చింతా లేదు. ఏ కష్టమూ, బాధా వాళ్ళ మనస్సుని తాకవు.

'ఎప్పుడూ అలా చిన్న పిల్లలుగానే ఉండిపోతే ఎంత బాగుండును' అనుకుంది నీరజ.

చిన్నప్పుడు తనూ అలాగే ఆడుకుంది. నవ్వుతూ తిరిగింది.

కాని, ఇప్పుడు ...

ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే చిలక పంజరంలో బంధింపబడినట్లు — తనూ కష్టాల పంజరంలో చిక్కుకుపోయింది.

నవ్వడం మరిచిపోయింది!

ఈ పంజరం విడిపోయి, ఎప్పటికైనా ఈ చిలకకి విముక్తి లభిస్తుందా?

మళ్ళీ ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే అదృష్టం కలుగుతుందా?

"నీరజా!"

ఆలోచనల నుండి బయటపడి తల త్రిప్పి చూసింది నీరజ.

ఎదురుగా వదిన కమల నిలబడి ఉంది.

"నువ్వా, వదినా!"

"అలా ఒంటరిగా నిలబడ్డావేం, నీరజా!" అనడిగింది కమల.

"ఏం లేదు. కూర్చో, వదినా" అంది నీరజ." స్తంభాని కానుకుని కూర్చుంటూ.

కమల నీరజ ప్రక్కన కూర్చుంది.

కమల, నీరజ ఇంచుమించు ఒకే ఈడువాళ్ళు. వాళ్ళిద్దరి మధ్య బంధుత్వం కంటే స్నేహమే ఎక్కువ.

కమల నీరజవేపే చూస్తూంది.

నీరజ అత్తవారింటి నుండి వచ్చి రెండ్రోజు లయింది. కాని ఇంతవరకూ తనతో సరిగ్గా మాట్లాడనే లేదు.

అదీకాక నీరజ ఇదివరకంటే చిక్కిపోయింది— నల్లబడింది.

నీరజ ఎందు కలా ఉందో తెలుసుకోవాలని రాత్రి నుంచీ ప్రయత్నిస్తూంది తను!

ఇప్పటికి అవకాశం చిక్కింది. నీరజ భుజం మీద చెయ్యి వేసి— "నీరజా, అలా ఉన్నావేం? ఏదన్నా విశేషమా?" అనడిగింది కమల మెల్లగా.

వదిన ప్రశ్న నీరజకి నవ్వు తెప్పించింది. 'తన బ్రతుక్కి అదొక్కటే తక్కువయ్యింది' [illegible] కుంది.

"నీరజా! అసలేం జరిగింది? ప్లీజ్, నాతో చెప్పవూ?"

వదిన అభిమానానికి నీరజకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

# యువత

## మీ సాహితీ సంపద

**నిర్వహణ : మంజూశ్రీ**

### గత సంచికలో ఇచ్చిన సాహితీ సంపద సమాధానాలు

1. కాటమరాజుతో జరిగిన యుద్ధంలో ఓడిపోయి నెల్లూరి సైన్యాధిపతి రణతిక్కన బడలిక తీర్చుకోడానికి ఇంటికి రాగా ఆయన భార్య చానమ్మ మగణ్ణి ఎద్దేవచేసే సందర్భం.
2. కొట్టరువు.
3. కేతన మహాకవి దశకుమార చరిత్రమనే కథా కావ్యాన్ని తిక్కనకు అంకితం ఇచ్చాడు.
4. శ్రీశ్రీ.
5. త్యాగరాజస్వామి వేంకటేశ్వరస్వామిని అర్చించినట్లు ఐతిహ్యం.
6. మువ్వగోపాల నామాంకితంగా.
7. తోల్కాప్పియం— చివర సంస్కృతం అయినా మొదట తమిళం.
8. వావిరి కొలను సుబ్బారావు పంతులు.
9. బ్రహ్మనాయుని కుమారుడు బాలచంద్రుడు. బాలచంద్రుని భార్య మాంచాల.
10. పి. నారాయణరెడ్డి.

## 11

1. తెలుగుదేశంలో ఆధునిక కాలాన జానపద సాహిత్యం గూర్చి గొప్ప కృషి చేసిన ఆచార్యుడు?
2. నేడుకూడా ప్రపంచానికి బోధిస్తున్న విఖ్యాత తత్త్వవేత్త, వేదాంతి, తెలుగువా డాయన?
3. బంటురీతి కొలువీయు వయ్య రామా—అనే కృతిని ఏ రాగంలో పాడతారు?
4. నేటి భారత దేశ సర్వ సైన్యాధిపతి ఇంటిపేరేమిటి?
5. తాళ్ళపాక అన్నమాచార్యుల వారి ఇష్టదైవం?
6. త్రిలింగ దేశమని తెలుగు దేశానికి పేరు రావడానికి పెద్దలేమని చెబుతారు?
7. తెలుగువారి విశిష్ట నాట్యం.
8. అరుణాచలానికి ఆధునిక తెలుగు సాహిత్యానికి ఏమిటి అనుబంధం?
9. చలం రాసుకున్న స్వీయ చరిత్ర పేరు?
10. తెలుగు లెంక అనిపించుకోవడానికి ముచ్చటపడే ఆధునిక మహాకవి?

**సమాధానాలు వచ్చే సంచికలో**

"వదినా! ఏం చెప్పను? ఎలా చెప్పను?" అంటూ ముఖం చేతుల్లో దాచుకుంది నీరజ.

"నీరజా! నువ్వలా బాధపడుతుంటే నేను చూడలేకున్నా. పోనీ నాతో చెప్పడానికి ఇష్టంలేకపోతే..."

కమల మాట పూర్తికాకుండానే నీరజ అందుకుని

"చ! అదేం కాదు, వదినా. నీ కంటే నాకు ఆప్తులెవరున్నారు? జరిగినదంతా నీకు చెపుతాను. చెప్పి ఇన్నాళ్ళూ నా గుండెని దహిస్తున్న ఈ అగ్నిని చల్లార్చుకుంటాను, వదినా!" అంటూ కొంగుతో ముఖం గట్టిగా తుడుచుకుంటూ ఇలా అంది:

"వదినా! నువ్వు ఈ ఇంటికి వచ్చిన ఆరు నెలలకి ప్రకాష్‌తో నా పెళ్ళయింది. నాన్న నా పెళ్ళి ఎంతో ఘనంగా జరిపించారు. పెళ్ళయిన వెంటనే ప్రకాష్ నన్ను తీసుకెళ్ళిపోయారు.

వదినా! రైల్లో ప్రకాష్‌తోపాటు వెడుతున్నప్పుడు మా దాంపత్యాన్ని గూర్చి ఎన్ని కలలు కన్నానో, ఎన్ని ఊహించుకున్నానో చెప్పలేను. నా కప్పుడు నా భవిష్యత్తంతా ఒకపంచరంగుల చిత్రంలా కనిపించింది.

అత్తవారింటి కెళ్ళాక వారం రోజులు ఎలా గడిచి పోయాయో నాకే తెలీదు. ఇంట్లో నేను, ప్రకాష్, మా అత్తగారు — ఆడపడుచులూ, మరుదులూ అంతా వెళ్ళిపోయారు. ప్రకాష్ నన్ను క్షణంకూడా విడిచిపెట్టేవాడుకాదు. ఆయన ప్రేమకి పొంగి పోతుండే దాన్ని. కాని, అదంతాకొత్తమోజని తర్వాత తెలిసింది.

ఒక రోజు సాయంత్రం ...

మే మిద్దరం సినిమాకి బయలుదేరబోతున్నాం. ఇంతలో ఆయన స్నేహితులు నలుగురు దబదబ మంటూ వచ్చారు.

హాల్లో కుర్చీల్లో కూర్చుని 'నాయనా, ప్రకాష్, ఇకనైనా ఆ అంతఃపురాన్ని విడిచి బయటి కొచ్చి మా ముఖాలు చూడు' అంటూ ఆయన్ని పిలిచారు.

ఆయన బయటి కెళ్ళారు.

వాళ్ళని చూడగానే ఆయన ముఖం వెలిగి పోయింది.

'అరె! మీరా!'

'మేం ఇంకా జ్ఞాపకమున్నామా, తండ్రీ!' అన్నారు వాళ్ళు.

'చ, ఏం మాటల్రా అవి' అంటూ ఆయన వాళ్ళ ప్రక్కన కూర్చుని 'ఊఁ. ఏమిటి ఆఫీసు విశేషాలు?' అని అడుగుతూ వాళ్ళతో మాటల్లో పడిపోయారు.

ఇక ఆ రోజు మేము సినిమాకి వెళ్ళలేదు. ఆయన ఏనిమిదింటివరకూ వాళ్ళతో మాట్లాడుతూ కూర్చుని ఆ తర్వాత లోపలి కొచ్చి గబగబా భోజనం చేసి మళ్ళీ వాళ్ళతో ఎక్కడికో వెళ్ళిపోయారు.

తిరిగి ఆయన ఇంటికి చేరేసరికి పదకొండయింది.

నేను మెలకువగా ఉండటం చూసి—'నువ్వింకా మేలుకుని ఉన్నా వెందుకు? పడుకోపోయావా?' అన్నారు.

ఆయన తను ఎక్కడి కెళ్ళారో, ఎందు కాలస్యం అయిందో చెపుతారని ఎదురు చూశాను. కానీ ఆయన ఆ విషయం ఏమీ చెప్పకుండా దుప్పటి ముసుగేసు కున్నారు.

ఆ రోజే కాదు. ఆ తర్వాత కూడా ఆయన ప్రతి రాత్రీ అలాగే ఆలస్యంగా వచ్చేవారు. నేను ఏదైనా అడిగితే 'ఆఫీసులో పనిలే' అనేవారు.

ఒక రోజు మా అత్తగారు ఎవరితోనో అంటోంది—

'పెళ్ళయ్యాకన్నా వా డా పేకాట మానుతా డనుకున్నా. ఈ మొద్దు ముఖానికి అంత తెలివితేట లుండి ఏడిస్తేగా?'

నే నా మాటలు విని నివ్వెరపోయాను. అంతే... నా కళ్ళముందు ఏదో తెరలు విడిపోతున్న ట్లనిపించింది. ఆయనకి పేకాట అలవాటు. అలవాటే కాదు వ్యసనం. అంతేకాదు, భార్యకంటే కూడా ఆయనకి పేకాటే ఎక్కువ.

ఆ రాత్రి ఈ విషయం ఆయన్ని నిలదీసి అడిగాను.

ఎలాగూ తెలిసిపోయింది గదా అనుకున్నారేమో— 'అవును. పేకాటకే వెడుతున్నాను. అయితే ఏమయిం దిప్పుడు? రాత్రంతా అక్కడే ఉండిపోవడం లేదుగా' అన్నారు చిరాకుపడుతూ!

నా కా మాటకు ఏం సమాధానం చెప్పాలో తోచ లేదు. మౌనంగా ఉండిపోయాను.

ఆయన ఉదయం తొమ్మిది గంటలకి ఆఫీసు

12—5—82

వెడితే తిరిగి ఆరు గంటలకు వచ్చేవారు. మళ్ళీ కాఫీ, టిఫిను తీసుకుని బయటకు వెళితే తిరిగి రాత్రి పది గంటలకు వచ్చేవారు.

ఇక రోజల్లా ఆ ఇంట్లో ఉండేది నేను, మా అత్తగారు.

వదినా! లోకంలో అత్తాకోడళ్ళు ఎంత సఖ్యంగా ఉంటారో నీకు తెలుసుగా. అదీగాక మా అత్తగారికి నేను కోడలుగా రావటం బొత్తిగా ఇష్టం లేదు. రాజమండ్రిలో ఎవరో ప్లీడరుగారు లక్ష రూపాయల కట్నం ఇస్తానంటే కాదని ఆయన నన్ను చేసుకున్నారట. అదీకాక నేను సారె ఏమీ తీసుకెళ్ళలేదట. ఆవిడకి పెళ్ళిలో సరిగ్గా మర్యాదలు జరపలేదట. ఇంకా ఏవేవో కారణాలు చూపి రోజూ సాధిస్తూ ఉండేది.

ఆయన రాజమండ్రి సంబంధం కాదని నన్ను చేసుకున్నారనే విషయం నాకెంతో ఆనందాన్ని కలిగించింది.

నేనంటే ఆయనకి ఇష్టమేనన్న మాట. నేను ప్రేమగా చెపితే ఆయన మంచి దారిలోకి వస్తారని ఎంతో సంబరపడిపోయాను.

ఒక రోజు ఆయన దగ్గర రాజమండ్రి సంబంధం విషయం ప్రస్తావించాను! దానికేం జవాబు చెపుతారోనని ఆసక్తిగా చూస్తున్న నేను ఆయన సమాధానం విని నిలువునా నీరైపోయాను! ఆయన ఏమన్నారో తెలుసా?

'అమ్మ చెప్పింది నిజమే! ఆ సంబంధం కాదని నిన్ను చేసుకున్నాను. లక్షరూపాయల కట్నం తెస్తే ఆవిడ మాట నేను వినాలి. నువ్వయితే నా మాట వింటావు. నేను చెప్పినట్లు పడి ఉంటావు.'

ఆ మాటలు విన్నాక ఈ భూమి బద్దలై నన్ను తనలో దాచుకుంటే బాగుండు ననిపించింది!

ఆయన ఎంతో ఇష్టంతో నన్ను చేసుకున్నారని పొంగిపోతున్నాను. కానీ ఆయన ఒక బానిసగా పడి ఉండటానికి నన్ను చేసుకున్నారని అప్పుడే తెలిసింది.

నా కలలన్నీ కాలిపోయాయి.

కన్నీళ్ళు మిగిలాయి.

ఆ రోజు మానసికంగా నే నెంత క్షోభ పడ్డానో ఆ దేవుడికే తెలియాలి.

ఆ తరువాత నా జీవితం యాంత్రికమైపోయింది!

ఆయన రోజూ పేకాటకి వెళ్ళేవారు. ఆది వారాల్లో ఆ కార్యక్రమాన్ని ఇంట్లోనే పెట్టేవారు.

వాళ్ళకి కాఫీలు, టిఫిన్లు అందించలేక నలిగి పోయేదాన్ని. వాళ్ళ నవ్వులు, వెకిలి పాటలు భరించ శక్యం కాకుండేది. కాని తప్పదు కదా!

రోజులు గడుస్తున్నాయి.

ఆయన కీ మధ్య పేకాటలో డబ్బు పోతూంది.

ఇంట్లో చాలా ఇబ్బందిగా ఉంటూంది! అందుకని నన్ను ఉద్యోగం చెయ్యమని గొడవ చేస్తున్నారు.

ప్రస్తుతం అక్కడున్న పరిస్థితుల్లో నాకు ఉద్యోగం చెయ్యటం ఇష్టం లేదు, వదినా! అది నాకు మరింత నరకప్రాయం అవుతుంది!

ఇంట్లో పని...ఆఫీసు పని!

పైగా తెచ్చిన డబ్బంతా ఆయన చేతిలోనే పొయ్యాలి.

# అద్భుతమైన అనుభవం

## మొక్కుబడి!

ఇదొక చిత్రమైన అనుభూతి. కేవలం విశ్వాసం వల్ల జరిగిన సంఘటనకావచ్చు. మనస్సు కలిగించిన ఒక మహితానుభవమని అనుకోనూ వచ్చు.

1958వ సంవత్సరమది. మా గీతాకిరన్ అప్పుడు మూడు నెలల పాప. మేము సికింద్రాబాద్‌లో ఉండే వాళ్ళం. నాకు టైఫాయిడ్ వచ్చింది. తను ఆఫీసుకు వెడితే జ్వరంలో ఉన్న నన్నూ, పాపనీ చూసే వాళ్ళు ఉండరని మావారు నన్నూ, పాపనీ పుట్టింట దిగవిడిచారు.

21 రోజులు పీడించి జ్వరం తగ్గిపోయింది. నాకు పథ్యం పెట్టారు. నా గదిలో ఎప్పుడూ మా అమ్మమ్మగారు తోడు ఉండేవి. నాకు పగటి పూట నిద్ర అలవాటు లేదు. అయినా, నాకు కునుకు పట్టకుండా మా అమ్మమ్మ జాగ్రత పడుతుండేది.

మా నాన్నగారి క్లయింట్స్ ఎవరో వచ్చి, నా గది గుమ్మం వద్ద మా అమ్మమ్మతో మాట్లాడుతుండగా నిద్రో, స్వప్నావస్థో, మరేమిటో తెలియని ఒక విచిత్రమైన మానసిక స్థితి కలిగింది. మా అమ్మమ్మా వాళ్ళూ మాట్లాడుకొంటున్న మాటలన్నీ తెలుస్తున్నాయి. కాని నేను నోరు పెగల్చలేను, కదలలేను. ఇంతలో గుమ్మం దగ్గర ఒక బాలిక వచ్చి నాతో "అమ్మకు రవిక ఇస్తానన్నావట. ఇవ్వు" అంది. "నేనూ ఏ అమ్మకూ రవిక ఇస్తాననలేదు. వెళ్ళు, అన్నాను మూగగా. మరి కొన్ని క్షణాలలో గుమ్మం వద్ద ఆ గుమ్మాన్ని మించిన ఒడ్డూ, పొడవూ ఉండి, తెల్లని చీర, తెల్లని రవిక, నుదుట అర్ధరూపాయంత కుంకుమ బొట్టు ఉన్న ఒక పల్లని మెరుపు లాంటి స్త్రీ కనిపించింది. "రవిక ఇస్తానన్నావు—మరచి పోయావా" అని ఆమె అడిగింది. ఆమె రూపంలో నేను వర్ణించలేని ఏదో ఒక ప్రత్యేకత ఉంది.

"నీ వెవరో నాకు తెలియదు. నే నెప్పుడూ నీకు రవిక ఇస్తానని అనలేదు" అని అంతకు మునుపు చిన్న పిల్లతో చెప్పినట్లే చెప్పాను. ఆమె వెళ్ళి పోయింది.

మరి కొంచెం సేపటికి నా శరీరం స్వాధీనంలోకి వచ్చింది. జరిగిన సంఘటనను మా అమ్మమ్మకు చెప్పాను. ఆమె "కలవచ్చిందేమో" అన్నది. అప్పుడు ఆమె అంతకు ముందు ఎవరితోనో మాట్లాడుతూ చెప్పిన సంగతులన్నీ ఏకరువు పెట్టి చెప్పాను. ఆమె ఆశ్చర్య పోయింది. "ఏ దేవతకైనా ఏమైనా మొక్కుకున్నావా ఎప్పుడైనా?" అని అడిగింది. అప్పుడు ఆలోచిస్తే జ్ఞాపకంవచ్చింది. నేను కాళికాదేవికి మా పాప పుట్టక ముందు మొక్కుకొన్న మొక్కు అది.

తర్కానికీ, ఆలోచనకీ అందని ఈ అనుభూతి నా మనస్సుపై చెరగని ముద్ర వేసింది.

**- నెల్లూరి వేదవతీదేవి**
(హైదరాబాద్)

## నిజమైన కల

సుమారు నాలుగు సంవత్సరాల క్రితం నల్గొండ నా మిత్రు డొకడు హైదరాబాద్ వచ్చి తన ఖర్చుతో నన్ను తిరుపతికి తీసుకు వెళ్ళాడు. దైవ దర్శనం చేసుకొని హుండీ వద్ద కొంచెంసేపు వేచి ఉండవలసి వచ్చింది. అప్పుడు నాకు జ్ఞాపకం వచ్చింది. నేను స్నేహితుడితో తిరుపతి రావడం దగ్గర నుంచి హుండీ దగ్గర వేచి ఉండడం వరకు అంతకు కొంత కాలం క్రిందటే కలగన్నాను. జరిగిన సంఘటనే మళ్ళీ జరుగు తున్నట్లు అనిపించింది. కల అంత గాఢంగా మనసులో నాటుకు పోయిందన్నమాట.

**- గోపారపు సత్యం**
(హైదరాబాద్)

## కలా?

1981 జూన్‌లో మావారు పారిస్ వెళ్ళారు. ఒక రోజు రాత్రి నేనూ, నా పిల్లలిద్దరూ నిద్రిస్తున్నాము. గాఢ నిద్ర పట్టిందో, కలో తెలియని ఒక విచిత్రావస్థ అది. తెలివిగా ఉన్నట్టే ఉంది. కాని శరీరం మాత్రం స్వాధీనంలో లేదు.

ఇంతలో ఫ్రిజ్ తలుపు తీసిన చప్పుడయింది. ఎవరో మంచి నీళ్ళు తాగిన చప్పుడయింది. ఎవరో అని చూడటానికి ప్రయత్నించాను. ఇంతలో ఒక ఆకారం నాకు దగ్గరగా వచ్చింది. ఆ వచ్చింది మావారే!

ఆశ్చర్యంవేసి ఆయన వంకే చూస్తుండి పోయాను. " నేను అక్కడ ఉండలేను, బాలా. వచ్చేస్తాను" అన్నా రాయన. ఇంతలో నాచేతులూ, కాళ్ళూ స్వాధీనంలోకి వచ్చాయి. నేను లేచి కూర్చోన గలిగాను. ఫ్రిజ్ తలుపువేసే ఉంది. ఎక్కడ వస్తువులక్కడ మామూలుగానే ఉన్నాయి. ఆగస్టులో మావారు. పారిస్ నుంచి తిరిగి వచ్చారు. కాని ఆయనకు ఇలాంటి అనుభవ మేదీ జ్ఞాపకం లేదు!

**- కె. బాల**
([illegible]ంబాయి)

గడప దాటి బయటకు రాకుండా ఇంట్లో ఉంటేనే సూటి పోటి మాటలతో మా అత్తగారు హింసిస్తూంది. ఇక ఉద్యోగం చేస్తూంటే ఇంకెన్ని మాటలు పడాలో! నే నివన్నీ భరించే స్థితిలో లేను.

అందుకే ఉద్యోగం చెయ్యనని ఆయనతో ఖచ్చితంగా చెప్పేశాను.

ఆయన ఉద్యోగం చెయ్యమనగానే నేను ఒప్పుకుంటానని అనుకున్నారేమో. నేను ఎదురు తిరిగేసరికి ఆయన తట్టుకోలేకపోయారు. ఆయనలోని రాక్షసుడు మేల్కొన్నాడు.

ఆ రోజు ఆయన ప్యాంటుకున్న బెల్టు నా ఒంటిమీద భరత నాట్యం చేసింది.

నేను ఆ దెబ్బలకి శరీరాన్ని అప్పగించి నిర్లిప్తంగా ఉండిపోయాను. ఆయన చెయ్యినొప్పి పుట్టేవరకూ కొట్టి బయటి కెళ్ళిపోయారు.

ఇక అప్పటినుంచీ ఆయనకూడా సూటి పోటి మాటలతో నన్ను చిత్రహింస పెట్టడం ప్రారంభించారు.

'అమ్మా! నీ మాట కాదని దీన్ని చేసుకున్నందుకు నాకు మంచి శాస్తి జరిగింది' అంటూ తల్లి దగ్గర బాధ పడేవారు.

కొడుకు ఇన్నాళ్ళకైనా నిజం తెలుసుకున్నందుకు ఆవిడ ఆనందపడి, 'అవున్రా, నాయనా! ఇది నీకు శనిగ్రహంలా దాపురించింది!'' అనేది సానుభూతిగా.

ఇప్పుడు నన్ను బాధ పెట్టడానికి తల్లీ కొడుకు లిద్దరూ ఏకమయ్యారు.

నేను ఉద్యోగం చెయ్యనని చెప్పినా ఆయన ప్రయత్నాలు మానలేదు. ఏ క్షణాన్నైనా నాకు ఉద్యోగం వస్తుంది. నేను చేరాలి. లేకపోతే నన్ను సజీవదహనం చేసినా చెయ్యచ్చు!''

నీరజ మాటలకి కమల భయంతో వణికిపోతూ ''నీరజా'' అని మాత్రం అనగలిగింది. నీరజ కమల వేపు చూస్తూ, ''ఏం వదినా! భయంగా ఉందా!'' అంటూ నవ్వింది.

''ఇన్నాళ్ళూ ఆ నరకంలో ఎలా ఉన్నావమ్మా!'' బాధగా అడిగింది కమల.

''ఉండక ఏం చెయ్యను, వదినా!''

''అదేం మాటమ్మా? మే మందరం ఇంకా బతికే ఉన్నాం!''

''మీరు మాత్రం ఏం చేస్తారు, వదినా! ఇన్నాళ్ళూ ఆయన ఎప్పటికైనా మారక పోతారా అనే ఆశతో బతికాను! ఇప్పు డా ఆశ పూర్తిగా అడుగంటి పోయింది! పరిస్థితి విషమించింది. నేను ఉద్యోగంలోనైనా చేరాలట! లేకపోతే ఇంకోటి అన్నారు. ఆయనకు లక్ష రూపాయలైనా ఇవ్వాలట! చూశావా, వదినా! మా ఆయన ఎంత విశాల హృదయుడో!''

నీరజ పెదవులు నవ్వుతున్నాయి! కాని కళ్ళ లోంచి నీరు చెంపల మీదికి ముత్యాల్లా జారుతూంది.

నీరజ కళ్ళు తుడుచుకుంటూ, ''వదినా! ఈ పరిస్థితుల్లో నాకు ఒక్కటే మార్గం కనబడుతూంది!'' అంది నెమ్మదిగా.

నీరజ అభిప్రాయం గ్రహించిన కమల కంగారు పడిపోయింది!

''నీరజా! నా కోరిక ఒకటి ఉంది! తీరుస్తావా!''

# అధర్వవేదంలో అక్షయ నిధులు

**ముంజులూరి నరసింహారావు, పోరంకి దక్షిణామూర్తి**

ప్రతి పరమాణు కణం (సబ్ అటామిక్ పార్టికిల్) శక్తి నృత్యాన్ని ప్రదర్శిస్తోందనడంకంటే అదే ఒక శక్తి నృత్యం అనడం సబబు. ఒక కణం మరో కణం చేత తాడన (బాంబార్డ్మెంట్)కు గురయినప్పుడు చాలా మిథ్యా కణాలు పుడుతూ ఉంటాయి, చస్తూ ఉంటాయి. పుట్టే ప్రతి కణానికీ వేరే వేరే మూల క్షేత్రా లున్నాయని భావించడం సరైనది కాదని ఇప్పటి భౌతిక శాస్త్రం ఏకక్షేత్ర సిద్ధాంతాన్ని (యూనిఫైడ్ ఫీల్డ్ థియరీని) ప్రతిపాదించింది. కాని అదింకా పూర్తిగా రూపు గట్టలేదు. అయితే వేదం ఆ బృహత్ క్షేత్రాన్ని విశ్వరూపంగా ఏనాడో దర్శింపజేసింది.

''ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం
కృష్ణ పింగలం
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై
నమోనమః''

—తైత్తిరీయ నారాయణం.

ఆ విశ్వరూపం ఎప్పటికీ మారుతూ (కణ పరిణామాల వల్ల) గతిమంతంగా ఉంటుంది కాబట్టి 'ఋతం' అని అన్నారు. ఆ పరిణామ నాటకానికి ఆధారభూతం కాబట్టి అది సత్యమూను. శాకటాయనుడు 'సత్య' మన్న శబ్దాన్ని 'సత్—య' అని విడదీసి, 'సత్'ను 'అస భువి' (ఉండటం) అన్న ధాతువునుంచీ, 'య' ను 'ఇ గతౌ' (కదలడం) అన్న ధాతువునుంచీ వేరువేరుగా నిష్పాదిస్తే, యాస్కుడు ఆ శబ్దానికి సంబంధం లేని ధాతువుల నుంచి ఇలా నిరుక్తం చెప్పడం చెప్పిన వాడి తప్పని అంటాడు. కాని శాకటాయను డిచ్చిన 'సత్య' నిరుక్తం సత్యమే అనిపిస్తోంది. ఎందుచేతనంటే ఉండటం, కదలటం— ఇదే అసలైన నిజం. ఋతం (ఋ గతి ప్రాపణయోః) అన్నది ఆ గతినించి మళ్ళీ 'ఉండటానికి', అంటే సత్పదార్థానికి ప్రవేశింప జేస్తుంది. 'ఋతం సత్యం' అని ఒకదాని వెంబడే ఒకటి వాడటం సృష్టి (స్థితి) లయాల అనాది అయిన చక్రవద్భ్రమణాన్ని చెప్పడమే అవుతోంది. ఆ విధంగా వాటి ఏకత్వాన్ని ప్రతిపాదించడమూ అవుతోంది.

అది విడి విడిగా ఋతం, సత్యం అనే కాదు. అలాగే అది ఋతమూ, సత్యమూ కూడా. అందుకనే అది 'పరంబ్రహ్మ'—అంటే పరమాత్మ. శ్రీకృష్ణుడు 'క్షరం' సర్వభూతాలూ, 'అక్షరం' దానికి ఆధారభూతమైన ''కదలని తత్త్వం'' అని చెబుతూ, ఆ పైన మూడోది 'పరమాత్మ' అని చెప్పుకొనే 'పురుషోత్తమ తత్త్వం' ఒకటి ఉందని అంటాడు.

''ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మే
త్యుదాహృతః
యో లోకత్రయ మా విశ్య బిభర్త్య వ్యయ
ఈశ్వరః''

—భగవద్గీత: 15—17.

ఆ తత్త్వం త్రిలోకాల్లోనూ కమ్ముకొని ఉండటమేకాక, అదే ఈశ్వరత్వాన్ని ఆవహించి తనలో ఏ పరిణామమూ లేకుండా వాటిని నిలబెడుతూ, క్షరాక్షరాల్ని రెంటినీ ఒకే సమయంలో ప్రదర్శిస్తూ ఉండటం వల్ల వాటికన్నా దొడ్డదైన ఈ తత్త్వం 'పురుషోత్తము' డన్న పేరు గడించింది. వ్యక్తావ్యక్తాల కన్న సనాతనమైన ఈ పురుషోత్తమ తత్త్వం అనన్య భక్తికే సాధ్యమని చెబుతూ, అది ఈ విశ్వమంతటా ఆవరించుకొని ఉండటమే కాక తనలోనే సర్వభూతాల్నీ ధరిస్తూందని దాని బహుమితీయత్వాన్ని (మల్టీ డైమెన్షనల్ నేచర్‌ను) ఎనిమిదో అధ్యాయంలో సూచించాడు.

''పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వ
నన్యయా
యస్యాంతస్థాని భూతాని యేన సర్వ మిదం
తతమ్.''


—భగవద్గీత: 8—22.

కదలిక ఉండడం, అదే సమయంలో దానికి ఆధారభూతంగా నిలకడగా ఉండడం ఒకే వస్తువుకు సంభవమా అంటే, అక్షరాలా సంభవమేనని చెప్పాలి. మాటవరసకి, మనం శరీరాన్ని కదలకుండా ఉంచామనుకోండి. శరీరం లోపల మాత్రం రక్తాదుల ప్రసరణం, జీవకణాల పుట్టుకలు, చావులు— ఇవన్నీ ఎడతెరిపి లేకుండా జరుగుతూనే ఉంటాయిగా మరి!

తాంత్రిక భాషలో 'కదలనిది' విశ్వ శరీరంలో మూలాధారంలో సుషుప్తిలో ఉండే మహా కుండలినీ శక్తి (స్థితిశక్తి— స్టాటిక్ ఎనర్జీ). అలాగే విశ్వ శరీరంలో ప్రతి కణజాలం (సెల్) లోనూ ఎప్పుడూ కదులుతూ ఉండే ప్రాణశక్తి (డైనమిక్ ఎనర్జీ) గతిమంతమైంది.

ఋతసత్యాల విన్యాసం 'ఇప్పటిదించి' అని చెప్పడానికి వీల్లేనంత పూర్వం నుంచి జరుగుతూ ఉంది. కాబట్టి ఈ విశ్వరూపం పురుష శబ్ద వాచ్యం కూడా అయింది (''పూర్వ మేవాహ మిహాసమితి. తత్పురుషస్య పురుషత్వం'' — అరుణం).

అవ్యక్తమైన — అంటే వేరుపరచి చూడడానికి వీలులేని — సత్ పదార్థం 'కృష్ణం'. నల్లగా ఉన్న చోట దేన్నీ వేరుగా చూడలేం కాబట్టి. ఆ అవ్యక్తం లోంచి ఈ జగత్తంతా వ్యక్తం కావడం 'పింగలం' అంటే రంగుపొందడం అన్నమాట (పింజవర్ణో, వర్ణం లాతి). అంటే సత్యానికి ఆవరణంగా ఏర్పడింది అని అర్థం. 'బ్రహ్మరాత్రి' రాగానే ఇది మళ్ళీ అవ్యక్తంలో లీనమై పోతుంది: ✱




అనడిగింది.

నీరజ కమల వేపు ఆశ్చర్యంగా చూస్తూ "ఏమిటది, వదినా!" అంది.

"తీరుస్తానని మాటివ్వు, నీరజా!" అంటూ చెయ్యి చాపింది కమల!

నీరజ ఆ చేతిలో చెయ్యి వేసి "వదినా! నీ కోసం ఏదైనా చేస్తాను—చెప్పు!" అంది.

"నువ్వెప్పుడూ ఆత్మహత్యకు ప్రయత్నించ కూడదు!"

"వదినా!"

"అవును! నాకు మాటిచ్చావు!"

నీరజ చిన్నగా నిట్టూర్చి "అలాగే వదినా!" అంది.

"నీరూ ...!"

కమల ఏదో చెప్పబోతుండగా గేటు చప్పుడయింది. ఇద్దరూ తలెత్తి చూశారు.

నీరజ అన్నయ్య రఘు లోపలి కొస్తున్నాడు.

"ఏమిటి వదినా మరదళ్ళు తీరిగ్గా కూర్చుని మాట్లాడుకుంటున్నారు?" నవ్వుతూ అని లోపలి కెళ్ళిపోయాడు.

"నీరజా! ఈ విషయం మీ అన్నయ్యతో చెపుతాను" అంది కమల.

"వద్దు, వదినా! కొద్ది రోజులపాటు నన్ను ప్రశాంతంగా ఉండనియ్యి" అంది నీరజ.

"సరే! నీ ఇష్టం. కానీ నువ్వు అనవసరంగా ఆలోచించి మనస్సు పాడుచేసుకోకు. మే మందరమూ ఉన్నాం. నీకేం భయం లేదు. విశ్రాంతిగా ఉండు" అంటూ లేచి లోపలి కెళ్ళింది కమల.

కమల మాటలతో నీరజకి కొద్దిగా ధైర్యం కలిగింది.

'అవును. తనెందుకు బాధపడాలి? తనని అభిమానించి, ఆదుకునే అమ్మా, నాన్నా, అన్నయ్యా, వదినా ఉన్నారు.

వీలైనంత త్వరలో అమ్మ, నాన్నలతో కూడా ఈ విషయం చెప్పేనుంది. వాళ్ళే ఏదో పరిష్కారం ఆలోచిస్తారు. తనిక విశ్రాంతిగా ఉండచ్చు' అను కుంది నీరజ!

• • • •

"ఏమండీ! నీరజ వచ్చి వారం రోజులు దాటు తోంది. కానీ తిరిగి వెళ్ళే మాటే ఎత్తడం లేదు' అంది మీనాక్షమ్మ భర్త కామేశ్వరరావు గారితో.

రాత్రి పదిగంటల సమయం...

కామేశ్వరరావుగారు మంచం మీద పడుకొని పేపరు తిరగేస్తున్నారు.

భార్య మాటలు విని — "వెడుతుంది లేవే — కొన్నాళ్ళుండనీ" అన్నారు.

"అది కాదండీ. అమ్మాయి వచ్చిన దగ్గర్నుంచీ అదోలా ఉంటోంది."

"ఏమయింది?"

"అది తెలిస్తే మీకు చెప్పేదాన్నిగా! సరిగ్గా తిండి తినదు. నిద్రపోదు. రోజు రోజుకీ చిక్కి శల్య మవుతోంది."

కామేశ్వరరావుగారు పేపరు పక్కన పెట్టి— "అలాగా!" అన్నారు సాలోచనగా.

"అలాగా అంటూ కూర్చుంటే కాదు. అమ్మాయిని పిలిచి అసలు విషయం తెలుసుకోండి" అం దావిడ గట్టిగా.

"సరే! ఇప్పుడే అడుగుతాను. నీరజ మేలుకు ఉందా?" అన్నా రాయన.

"ఆఁ! ఏదో పుస్తకం చదువుకుంటోంది."

"అయితే పిలు" అని లేచి కూర్చున్నారు కామేశ్వరరావుగారు.

మీనాక్షమ్మ లోపలికెళ్ళి నీరజని పిలుచుకుని వచ్చింది.

"నీరజా! రా! అలా కూర్చో!" అన్నారు కామేశ్వరరావుగారు.

నీరజ తండ్రి కెదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది.

కామేశ్వరరావుగారు కూతురి వైపు చూస్తూ— "నీరజా! అల్లుడుగారు ఉత్తరాలు వ్రాస్తున్నారా?" అనడిగారు.

ఆ ప్రశ్నతో వాళ్ళెందుకు పిలిచారో అర్థం అయింది నీరజకి.

తల వంచుకొని "లేదు, నాన్నా!" అంది.

మీనాక్షమ్మ అందుకుని — "నీరజా! నువ్వు వచ్చిన దగ్గర్నుంచీ అదోలా ఉంటున్నావు—అస లేమయింది చెప్పమ్మా! నువ్వు చెప్పందే మా కెలా తెలుస్తుంది?" అంది.

"అవునమ్మా, చెప్పు. మా దగ్గర కూడా దాపరిక మేనా?" తండ్రి అన్నాడు.

ఆ మాటలకి కరిగిపోయింది నీరజ! జరిగినదంతా క్లుప్తంగా చెప్పి, "అమ్మా! ఇక నే నక్కడకు వెళ్ళను" అంది.

ఆ మాట వినగానే ప్రోత ఇద్దరికీ నోట మాట రాలేదు.

నీరజ తల వంచుకుని దుఃఖిస్తోంది.

కూతురికి ఏం చెప్పాలో, ఎలా ఓదార్చాలో ఇద్దరికీ అర్థం కాలేదు.

మీనాక్షమ్మ కూతురి దగ్గరగా వచ్చి తల మీద చెయ్యి వేసింది.

"నీరజా! ఏడవకు, తల్లీ! ఇదంతా మా ఖర్మ. అల్లుడుగారు ఎంతో మంచివాడని పొంగిపోయాం! ఊరుకో, అమ్మా. నాన్నగారు ఏదో ఉపాయం ఆలోచిస్తారు" అంది తల నిమురుతూ.

"నీరజా! ప్రకాష్‌ని రమ్మని ఉత్తరం వ్రాస్తాను. అతనితో మాట్లాడదాం" అన్నారు కామేశ్వరరావుగారు.

నీరజ మాట్లాడలేదు.

ముగ్గురూ ఎవరి ఆలోచనలో వాళ్ళు ఉన్నారు.

పది నిమిషాలు గడిచాయి.

నీరజ లేచి "అమ్మా! ఇక నేను వెళ్ళి పడు కుంటాను!" అని లోపలకు వెళ్ళిపోయింది! కామేశ్వరరావుగారు మంచం మీద పడుకుని దుప్పటి కప్పుకున్నారు.

కాని ఆయనకు నిద్ర రావడం లేదు.

నీరజ చెప్పిన విషయాలే జ్ఞాపకం వస్తున్నాయి.

'తను కంపెనీ నే నేజరుగా ఇంకో రెండేళ్ళలో రిటైరవబోతున్నాడు! తన అయిదుగురు పిల్లల్లో రఘు పెద్దవాడు! తరవాత నీరజ! నీరజ తరవాత ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల. రఘు పెళ్ళయ్యాక నీరజకి పది వేలు కట్నం ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశాడు తను. ప్రకాష్‌ని చూసి నీరజకి మంచి సంబంధం దొరికిందని చాలా సంతోషించే వాడు తను.

కానీ ప్రకాష్ ఇంత దుర్మార్గుడా!

పైకి అలా కనబడడం లేదే!

ఒక వేళ నీరజే గోరంతలు కొండంతలు చేస్తోం దేమో?

ఈ కాలపు ఆడపిల్లలకి మరీ ఆవేశం ఎక్కువ!

కథలు చదివీ, సినిమాలు చూసీ భర్త ఏ చిన్న మాటన్నా సహించలేక పోతున్నారు.

రేపు ప్రకాష్‌ని రమ్మని రాయాలి. అతడొస్తే అన్ని విషయాలూ మాట్లాడవచ్చు' అనుకుంటూ కళ్ళు మూసుకున్నారు కామేశ్వరరావుగారు!

• • • •

మూడో రోజున ప్రకాష్ దగ్గరినుంచి ఉత్తరం

వచ్చింది.

దానిలో రెండే వాక్యాలున్నాయి.

"నా కెవరితోనూ మాట్లాడే అవసరం లేదు! నీరజకి ఉద్యోగం వచ్చేట్టుంది కాబట్టి వెంటనే పంపండి!"

ఆ ఉత్తరం చదువుకుని కామేశ్వరరావుగారు నిర్ఘాంతపోయారు!

మెల్లిగా తేరుకుని, "నీరజా!" అని పిలిచి ఆమె కా ఉత్తరం చదివి వినిపించారు.

"నాన్నా! ఇప్పటికయినా అర్థం అయిందా ఆయన తత్త్వం!" అంది నీరజ!

కామేశ్వరరావుగారు మాట్లాడలేదు.

క్షణం ఆగి "సరేలేమ్మా! రాత్రికి అన్నయ్యతో కూడా మాట్లాడతాను" అని అన్నారు.

నీరజ లోపలకు వెళ్ళింది.

ఆ రాత్రి జరిగినదంతా రఘుతో చెప్పారు కామేశ్వరరావుగారు.

"నాన్నా! నీరజకి పెళ్ళి చేసి పంపించాం. అంత వరకే మన బాధ్యత! ఇక కష్టమైనా, సుఖమైనా అది అక్కడే ఉండాలి!" అన్నాడు రఘు.

కామేశ్వరరావుగారు మవునంగా ఉండిపోయారు.

"నాన్నా! మాట్లాడవేం! ప్రకాష్ మాత్రం ఏమన్నాడు! ఉద్యోగం చెయ్యమన్నాడు. అది తప్పా? ఈ కాలంలో భార్యా భర్త లిద్దరూ ఉద్యోగం చేస్తున్నారు. ఆడది అవసరమైతే ఇంటి పనీ, బయట పనీకూడా చెయ్యాలి. దాని కోసం ఇంత రాద్ధాంతమా!" అంటూ ముఖం చిట్లించాడు రఘు.

"అవునండీ! సంసార మన్నాక ఏవో కలతలు వస్తుంటాయి. వాటికి సర్దుకు పోవాలి కానీ ఇలా కాపరాలు వదిలి పెట్టుకు వస్తే ఎలా! దానికి చిన్నతనం—ఆవేశంఎక్కువ. మనం నచ్చ చెప్పి పంపిద్దాం!" అంది మీనాక్షమ్మ.

"వీలైనంత త్వరలో నీరజని పంపించెయ్యడమే మంచిది, నాన్నా! లేకపోతే ప్రకాష్‌తో గొడవవస్తుంది. ఇక ఆ తరవాత మీ ఇష్టం" అని వూరుకున్నాడు రఘు.

కామేశ్వరరావుగారుకూడా అదే అభిప్రాయంతో ఉన్నారు. ప్రకాష్ ఉత్తరం చదివిన దగ్గిరినుంచి ఆయనకి చాలా కంగారుగా ఉంది! నీరజకి మెల్లగా నచ్చచెప్పి ప్రకాష్ దగ్గిరికి పంపాలని చూస్తున్నారు.

"ఏమిటండీ మీ ఆలోచన!" అంది మీనాక్షమ్మ.

"ఏం లేదు. నీరజని పిలు!" అన్నా రాయన.

మీనాక్షమ్మ అక్కడినుంచే నీరజని పిలిచింది.

నీరజ గదిలోకి వచ్చింది.

"నీరజా! మధ్యాహ్నం అల్లుడు గారి ఉత్తరం చూశావు కదా! ఏమంటావు?" అడిగారు కామేశ్వరరావుగారు.

"నేను అక్కడికి వెళ్ళను, నాన్నా!" అంది నీరజ నిశ్చితంగా.

"నీరజా! నీకు చిన్నతనం! లోకం గురించి తెలీదు! తొందరపడి నిర్ణయాలు చేసుకోకు!" అన్నాడు రఘు.

"అన్నయ్యా! ఇది ఒక్క రోజులో తీసుకున్న నిర్ణయం కాదు! రెండేళ్ళ నుంచీ ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చాను!"



ఫోటో- బి. నరసింగరావు

నీరజ మాటలకి విసుక్కున్నాడు రఘు.

"అయితే నువ్వు చెప్పే దేమిటి అతనికి విడాకు లిచ్చేసి ఇక్కడే ఉండిపోతావా? అదేం మంచి పద్ధతి కాదు" అన్నాడు.

నీరజకి కోపం వచ్చింది.

"ఏం? ఎందుక్కాదు?" అంది.

"నీరజా! ఆవేశపడకు. మేం చెప్పేది జాగ్రత్తగా విను. భర్తని విడిచిపెట్టిన ఆడదానికి సంఘంలో గౌరవం ఉండదు. భర్త ఆడదానికి గొడుగులాంటి వాడు. ఆ రక్షణ లేకపోతే ఆ స్త్రీ జీవితం కుక్కలు చింపిన విస్తరి అవుతుంది" అన్నారు కామేశ్వరరావుగారు.

"అవును నీరజా! భర్త ఎటువంటివాడైనా అతడే ఆడదానికి దేవుడమ్మా. మేమూ సంసారాల్లో కష్టా లనుభవించాం! కానీ ఎప్పుడూ కాపరాల్ని వదిలేసి పుట్టింట్లో ఉండా లనుకో లేదు. మొగుడు మంచివాడైనా, రాక్షసుడైనా అతడి దగ్గరే పడుండాలి ఆడది" అంది మీనాక్షమ్మ.

"నీరజా! ఈ ఇంటి ఆడపిల్ల మొగుణ్ణి వదిలి పెట్టిందంటే మా కందరికీ ఎంత తలవంపులో ఆలోచించావా? నేనూ, నాన్నగారూ నలుగురిలోనూ తిరగాల్సిన వాళ్ళం. అందరూ మమ్మల్ని ప్రశ్నిస్తుంటే మేమేం సమాధానం చెప్పాలి? మా పరువు ప్రతిష్ఠలు గంగలో కలిసిపోతాయి! అదీకాక పెళ్ళి కావలసిన చెల్లెలు ఉంది. దానికీ జన్మలో పెళ్ళి అవుతుందా? నీ తమ్ముళ్ళని అందరూ ఎంత అప హ్యాంచు కుంటారో తెలుసా?" రఘు అన్నాడు.

వాళ్ళ మాటలు వింటూంటే నీరజకి దుఃఖం ఉప్పెనలా ముంచు కొస్తోంది.

ఎలాగో గొంతు పెగుల్చుకుని— "నాన్నా! పోనీ రెండు నెలలు ఉంటాను. అక్కడ పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది" అంది ప్రాధేయపడుతూ.

"వద్దమ్మా! రెండు నెలలు ఉండడం వలన ప్రయోజనం ఏముంది? ఎప్పటికైనా అక్కడికు వెళ్ళాల్సిందేగా! అదీకాక నువ్వు వెంటనే వెళ్ళకపోతే అల్లుడుగారికి కోపం వస్తుంది. ఎందుకీ లేనిపోని గొడవ, చెప్పు" అన్నారు కామేశ్వరరావుగారు.

నీరజ ఇక అక్కడ ఉండలేకపోయింది. తన గది లోకి వెళ్ళి మంచం మీద పడుకుని భోరున విలపించ సాగింది.

'వీళ్ళసలు తన తల్లిదండ్రులేనా!

తను వీళ్ళ కన్న కూతురేనా? తనకంటే గౌరవ ప్రతిష్ఠలు ఎక్కువా వీళ్ళకు? అమ్మా నాన్నా తన కన్నీటిని తుడుస్తారని, తనకేదో ఒక దారి చూపిస్తారని ఎంతో ఆశతో ఉంది.

కాని ... వీళ్ళకు తను అక్కరలేదు. తన కష్ట సుఖా లక్కర్లేదు. సంఘమే కావాలి. తను చచ్చినా ఫర్వాలేదు. సంఘంలో తమ పరువు నిలిస్తే చాలు. వీళ్ళు తన తల్లిదండ్రులు కాదు. రాక్షసులు. ఇప్పుడేం చెయ్యాలి? మళ్ళీ ఆ నరకంలోకి వెళ్ళాలా? తను వెళ్ళకపోయినా కాళ్ళూ చేతులూ కట్టి అయినా అక్కడకు తీసుకెళ్ళి పడేస్తారు. వీళ్ళు అంతటి దుర్మార్గులు కూడా! లోకంలో ప్రేమ, అభిమానం ఏవీ లేవు. అంతా స్వార్థం. ఇక ఈ ఇంట్లో క్షణం కూడా ఉండలేదు. అక్కడికే వెళ్ళాలి. చావైనా, బ్రతుకైనా ఇక అక్కడే! వెళ్ళిపోవాలి. నీరజ ఏడుస్తోంది. మధ్య మధ్య ధైర్యం తెచ్చుకుంటోంది! ఆ రాత్రల్లా నిద్రపోకుండానే గడిపింది.

(సశేషం)

(క్రిందటి సంచిక తరువాయి)

ఉదయం లేస్తూనే సూట్‌కేస్ సర్దుకుంటున్న నీరజని చూసి కమల బాధపడింది.

రాత్రి భర్తకు నచ్చచెప్పాలని తనెంతో ప్రయత్నించింది. కాని రఘు —

"ఆడ దన్నాక మొగుడు నాలుగు తిట్టినా పడుండాలి గానీ రోడ్డెక్కుతారా? ఈ వెధవ చదువులొచ్చి యీ ఆడవాళ్ళను పాడుచేస్తున్నాయి. పదో ఏటనే పెళ్ళి చేసేస్తే నోరుమూసుకుని పడుండేవారు" అన్నాడు.

తన భర్త చదువుకున్నాడు ఏం లాభం! సంస్కారం లేదు. అతని ధోరణి—తను అలవాటు పడిపోయింది. కాబట్టి పట్టించుకోలేదు. కానీ నీరజ స్థితి తలుచుకుంటేనే తనకి చాలా విచారంగా ఉంది.

నీరజకి తనెంతో ధైర్యం చెప్పింది. "మేమందరమూ లేమా?" అంది. నిశ్చింతగా ఉండమని అభయం ఇచ్చింది. కాని తనెంత పిచ్చిది! వీళ్ళ సంగతి తెలిసి ఉండి తనెలా నీరజకి చెప్పింది!

తన పుట్టింటి వారిని వీళ్ళెన్ని ఇబ్బందులు పెట్టారో లెక్కలేదు.

అలకపాన్పు మీద రఘుకి 'స్కూటర్' కొని పెడతానని తన తండ్రి మాటిచ్చాడు. కానీ డబ్బు లేక కొనివ్వలేకపోయాడు.

సంవత్సరం కిందట తను పురిటికి పుట్టింటికెళ్ళినప్పుడు 'స్కూటర్'కి డబ్బు తీసుకొస్తే కానీ తిరిగి రావద్దని చెప్పారు. తన తండ్రి ఇల్లు తాకట్టు పెట్టి కొనిచ్చాడు.

అవన్నీ జ్ఞాపకం వచ్చి కమల కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'నీరజా! మన జీవితా లింతే నమ్మా. ఏం చేస్తాం? పరిస్థితులతో రాజీ పడాల్సిందే!' అనుకుంటూ నిట్టూర్చింది కమల.

నీరజ అన్నీ సర్దుకుని కమల దగ్గరకు వచ్చి "వదినా! నేను వెడుతున్నాను!" అంది కన్నీళ్ళతో.

కమల నీరజని దగ్గరికి తీసుకుని కన్నీరు తుడిచింది.

"వదినా! బతికుంటే మళ్ళీ కనిపిస్తాను!"

కమల కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"అలా అనకు, నీరజా. నువ్వు నూరేళ్ళపాటు పిల్లా పాపలతో హాయిగా ఉంటావు!"

అంత దుఃఖంలోనూ ఆ దీవెన వినగానే నీరజకి నవ్వు వచ్చింది.

'వదినా! నువ్వెంత పిచ్చిదానివి!' అనుకుంది మనసులో.

"నీరజా! రిక్షా వచ్చింది! త్వరగా రా!"

రఘు బయట నుండి కేక పెట్టాడు.

నీరజ మరొకసారి వదినతో చెప్పి బయటికొచ్చింది. తల్లీ, తండ్రీ వరండాలో నిలబడ్డారు.

"వెడుతున్నాను" అంది వాళ్ళ వేపు చూడకుండా!

"నీరజా! అనవసరమైన పట్టుదలలతో కాపరం పాడు చేసుకోకు!" అన్నాడు తండ్రి.

"నీరజా! సంసార మన్నాక కలతలు వస్తుంటాయి! ఆడదే సర్దుకు పోవాలి" అంది తల్లి!



"అవునమ్మా—ఆడదానికి కోపాలు, ఆవేశాలు ఉండకూడదు. అసలాడది మనిషైతే కదా! ఆడది ఒక ప్రాణం లేని వస్తువు. నాన్నా! ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకున్నా నీ రోజు. మీరు చెప్పినట్లే నడ్చుకుపోతాను!"

గట్టిగా అనాలనుకుంది! కాని దుఃఖం గొంతులో అడ్డు పడడంతో ఒక్క మాటకూడా మాట్లాడలేక పోయింది! గబగబా నడిచి వెళ్ళి రిక్షాలో కూర్చుంది. రఘు పక్కన కూర్చున్నాడు.

కూతురు ఏ గొడవ చెయ్యకుండా వెళ్ళిపోవడం చూసి మీనాక్షమ్మ, కామేశ్వరరావుగారు హాయిగా వూపిరి పీల్చుకున్నారు!

• • • •

రైలు ముందుకు సాగుతూంది. నీరజ మనస్సు విచారంతో నిండి పోతూంది.

'ఇంకొద్ది గంటల్లో తను మళ్ళీ ఆ నరకంలోకి అడుగు పెడుతుంది.'

అక్కడి పరిస్థితి తల్చుకుంటూంటే నీరజ శరీరం భయంతో జలదరిస్తూంది.

ఈ క్షణాన రైలు దిగి పారిపోవాలని ఉంది.

కానీ ఎక్కడి కెడుతుంది!

తనని ఎవ రాదరిస్తారు!'

కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

కిటికీ వేపు తిరిగి కళ్ళు తుడుచుకుంది.

'ఇక తను జీవచ్ఛవంలా తయారవ్వాలి. మర బొమ్మలా వాళ్ళు చెప్పింది చెయ్యాలి! అలా చేసి చేసి అక్కడే సమాధి అయిపోవాలి.

ఇక అంతే.'

హఠాత్తుగా రైలు పెద్ద కుదుపుతో ఆగింది.

నీరజ తూలి పడబోయి అతి కష్టం మీద ఆపుకుంది.

ఆ కంపార్టుమెంటులో ఉన్న చాలా మంది ముందుకు పడి దెబ్బలు తగుల్చుకున్నారు.

రైలు ఆగగానే 'ఏం జరిగిందో' అనుకుంటూ అందరూ కిందికి పరిగెత్తారు.

నీరజ కిటికీలోంచి తల బయటకు పెట్టి చూసింది.

అందరూ హడావుడిగా ఇటూ ఆటూ పరిగెడు తున్నారు కానీ, విషయం ఏమిటో తెలీడం లేదు.

ఏం జరిగిందో తెలుసుకోవాలనే ఉత్కంఠతో నీరజకూడా లేచి రైలు దిగింది.

ఇంజను దగ్గర పెద్ద గుంపు కనబడింది.

నీరజ అక్కడకు వెళ్ళి ఏమయిందని అక్కడున్న వాళ్ళని అడిగింది.

"ఎవరో అమ్మాయి రైలు కింద పడింది!" అన్నారు.

నీరజ గుంపును తప్పించుకుని ముందు కెళ్ళింది.

ఆ అమ్మాయిని రైలు కట్ట పక్క పడుకో బెట్టారు. తల నుండి రక్తం కారుతూంది. మనిషి నిద్ర పోతున్నట్లుగా ఉంది. నిండా పాతికేళ్ళు కూడా ఉండవు. చక్కటి ముఖం.

నీరజ ఆ అమ్మాయినే చూస్తూ 'రైలు కింద పడేంత కష్టం ఆ అమ్మాయికి ఏం వచ్చిందా' అని ఆలోచిస్తూంది.

"అదిగో చూడండి! ఆ అమ్మాయి గుప్పెట్లో ఏదో ఉంది" అన్నా రెవరో.

ప్రక్కనే ఉన్న పోలీసు ఆ గుప్పిట విప్పి అందు లోంచి ఒక కాగితం తీసి బిగ్గరగా చదివాడు.

"పంజరం విడిపోతోంది! ఇక ఈ పక్షి హాయిగా ఆకాశంలో విహారం చేస్తుంది."

"ఏమిటో అర్థం పర్థం లేని రాత." ఎవరో విసుక్కుంటున్నారు.

దానిలోని అర్థం గ్రహించిన నీరజ గిరుక్కున వెనక్కి తిరిగి తన కంపార్టుమెంటులోకి వచ్చి కూర్చుంది.

ఆ మాటలే జ్ఞాపకం వస్తున్నాయి. 'ఆ అమ్మాయిది కూడా తనలాటి జీవితమేనేమో! తను పదినికి మాటివ్వకుండా ఉంటే ఆ అమ్మాయిలా కష్టాల నుండి విముక్తి పొంది ఉండేది. ప్చ్! ఏం లాభం! తన కా అదృష్టం లేదు.' బాధగా కళ్ళు మూసుకుంది నీరజ.

రెండు గంటల తర్వాత రైలు మెల్లిగా కదిలింది.

• • • •

"అబ్బ! ఏ రోజు పేపరు చూసినా అన్నీ హత్యలూ, ఆత్మహత్యలేరా!" అని విసుగ్గా పేపరు మడిచాడు విశ్వం.

# యువత

## మీ సాహితీ సంపద

నిర్వహణ : మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన సాహితీ సంపద సమాధానాలు

1. బిరుదరాజు రామరాజు.
2. జిడ్డు కృష్ణమూర్తి.
3. హంసధ్వని.
4. కొటికల పూడి.
5. తిరుపతి వేంకటేశ్వరస్వామి.
6. కాళేశ్వరం, ద్రాక్షారామం, శ్రీశైలం అనే శైవక్షేత్రాలకు నిలయం కాబట్టి.
7. కూచి పూడి.
8. గుడిపాటి వెంకటచలం.
9. చలం.
10. తుమ్మల సీతారామమూర్తి చౌదరి.

## 12

### ప్రశ్నలు

1. దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రిగారి స్వస్థలం?
2. మనందరికీ ఎంతో ఇష్టమైన పండుగపేరున ఖండకావ్య సంపుటిని ప్రకటించిన గొప్ప కవి?
3. ఉన్నవ లక్ష్మీనారాయణగారి ఇల్లాలు?
4. హంపీక్షేత్ర రచయిత?
5. బారిస్టర్ పార్వతీశం అనే హాస్య నవలను ఎవరు రచించారు?
6. పెద్దతనం వచ్చాక పూర్తిగా అంధుడైపోయిన మహాకవి, గొప్ప నవలా రచయిత?
7. ఆధునిక కాలాన రాజమహేంద్రవరంలో కవిత్రయంగా కీర్తికెక్కారు—ఎవరు?
8. "అదుగో ద్వారక ఆలమంద లవిగో" అన్న పద్యం ఎందులోది? ఎవరు రాశారు?
9. పింగళి నాగేంద్రరావు కూర్చిన మాటలు పాటలతో వచ్చిన రెండు సినిమాలు చెప్పండి?
10. ఆంధ్రకేసరి అని పిలుచుకొని తెలుగుదేశం పొంగిపోయిన మహా పురుషుడు?

సమాధానాలు వచ్చే సంచికలో

షేవింగ్ చేసుకుని అద్దంలో ముఖాన్ని పరీక్షగా చూసుకుంటున్న కృష్ణ ఆ మాటలు విని నవ్వుతూ— "ఇంతకీ నీకు వివుగు కలిగించింది హత్యా, లేక ఆత్మహత్యా!" అన్నాడు.

"ఆత్మహత్యలాంటి హత్య!"

"అదేమిట్రోయ్" అంటూ కృష్ణ కొద్దిగా ఎర్రబడ్డచోట పౌడరు అద్దుకో సాగాడు.

"ఈ వార్త విను నీకే తెలుస్తుంది" అని పేపరు విప్పి చదవసాగాడు.

"పుట్టింటి నుంచి సారె పట్టుకు రాలేదని అత్తగారూ, భర్త కలిసి ఇరవై ఏళ్ళ కోడలిని హత్య చేసి ఆత్మహత్య క్రింద చిత్రీకరించారు. పోలీసు దర్యాప్తులో ఈ విషయం బయటపడింది."

మళ్ళీ పేపరు మడిచి "ఇలాంటి వెధవ న్యూస్ వేసి ముందు మనల్ని చంపుతున్నారు" అన్నాడు విశ్వం.

కృష్ణనుండి ఎటువంటి కామెంట్ రాకపోవటంతో తలెత్తి కృష్ణవేపు చూశాడు విశ్వం.

కృష్ణ సోఫాలో వెనక్కి వాలి ఎటో చూస్తున్నాడు.

"అదేమిట్రోయ్—దేవదాసు పోజు పెట్టావు! ఇప్పు డంత కష్టం నీకేం వచ్చింది, నాయనా!" అన్నాడు విశ్వం!

"అదేరా—పాపం! ఆ అమ్మాయిని తలుచు కుంటుంటే బాధగా ఉందిరా. కాలం మారినా ఆడవాళ్ళకు భర్త, అత్తగార్ల ఆరళ్ళు తప్పటం లేదు."

"ఒరేయ్! నాన్నా, వాటిని గూర్చి ఆలోచించ డానికి ఆడవాళ్ళ సంఘాలు చాలా ఉన్నాయి. నీకూ, నాకూ ఎందుకురా ఈ బాధ?"

కృష్ణ సరిగ్గా కూర్చుని విశ్వంవేపు చూశాడు.

"విశ్వా! నీకు తెలీదేమో! స్త్రీకి ప్రథమ శత్రువు స్త్రీయేరా. బయట ఉపన్యాసాలు బాగానే ఇస్తారు. కాని ఆచరణమాత్రం పూజ్యం."

"మనమేం చేస్తాంరా? మర్రిచెట్టు వూడల్లా సంఘంలో ఈ మూఢాచారాలు, చాందస భావాలు పాతుకుపోయాయి. ఇప్పుడు వాటిని ఎవరు తెగ్గొట్ట గలరురా?"

"ఎవరేమిటి? మనమే! మనిషి తలుచుకోవాలే గానీ ఏ పనైనా చెయ్యగలడు" అన్నాడు కృష్ణ.

"సరే, నాయనా! నువ్వేదైనా చెయ్యగలవు. నా కా సంగతి తెలుసుగానీ, నా ట్రైన్‌కి టైమవు తోంది — ముందు టిఫిను తెప్పించు!" అంటూ విశ్వం లేచి బాత్‌రూమ్‌లో కెళ్ళి స్నానం చేసి వచ్చాడు. టిఫిను తిన్నాక కృష్ణ కూడా వెళ్ళి స్నానం చేసి వచ్చాడు.

"కృష్ణా! నువ్వు కూడా మా వూరికి రాకూడదూ! వస్తానంటూ ఎప్పుడూ మాటలే దన్నావుగా?" అన్నాడు విశ్వం టైకి ముడి వేసుకుంటూ.

"అలాగే వస్తాను. కానీ ఇప్పుడు కాదు. నెక్స్టు టైమ్ - మనం సౌత్ టూర్ పెట్టుకున్నాం గదా! అప్పుడు మీ ఇంట్లో వారం ఉంటాను—సరేనా?"

"అవునులే. ఇప్పుడెందుకు వస్తావు. నాకన్నా నీ ప్రియురాలే ఎక్కువ" అన్నాడు విశ్వం విష్ణు రంగా.

## తప్పంతా మాదే

ఒకడి గుర్రాన్ని ఎవరో దొంగిలించుకు పోయారు.

"నీదే పొరపాటు, ఆ గుర్రాన్ని కట్టు దిట్టంగా బంధించి, గుర్రపు శాలకు తాళాలు సరిగా పెట్టుంటే ఇంత పని జరిగేదా?" అన్నా డొకాయన.

"నీ నౌకరుదే పొరపాటు. గుర్రపుశాల తలుపులు బార్లా తీసి వెళ్ళి పోవడం ఎక్కడైనా చూశామా? వాళ్ళ బద్ధకం వెధవై ఉంటాడు" అన్నాడు మరొకాయన.

గుర్రం పోగొట్టుకున్న తడికి చెడ్డ చిరాకేసు కొచ్చింది.

"అంతేలెండి, తప్పంతా మాదే మరి. కానీ దొంగి లించిన వెధవలో మీ కసలు తప్పే కనిపించలేదా?" అని అరిచాడు.

—ప్రసీల్

"నాన్సెన్స్! ఇంకా ప్రియురాలేమిటి! అదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు నీరజ మూరు పైసలా ఆదర్శ గృహిణి! మొగుణ్ణి దైవంగా పూజించే భారత నారి! అది సరేగానీ, నువ్వు ఎల్లుండి ప్రొద్దున్న కల్లా ఇక్కడుండాలి! వచ్చేటప్పుడు కోవాలు, జంతి కలు, అరిసెలు తేవాలి. లేకపోతే వూరుకునేదిలేదు. తెలిసిందా?" అన్నాడు కృష్ణ బెదిరిస్తూ.

విశ్వం తల వంచి వినయంగా "జీ సాబ్!" అన్నాడు.

కృష్ణ నవ్వేశాడు.

విశ్వం వాచీ చూసుకుంటూ, "బాప్ రే! చాలా టైమయింది. ఇలా మనం కబుర్లు చెప్పుకుంటూ కూర్చుంటే ట్రయిన్ మిస్సయ్యేట్టుంది" అని సూట్‌కేస్ పుచ్చుకుని బయటికి నడిచాడు.

కృష్ణ అతన్ని అనుసరించాడు.

ఇద్దరూ హోటల్ దాటి రోడ్డుమీద కొచ్చారు.

"ఇక నేను వెడతారా" అన్నాడు విశ్వం.

"సరే! అమ్మని, నాన్నని, తమ్ముళ్ళని అడిగా నని చెప్పు" అన్నాడు కృష్ణ.

విశ్వం తలూపి రోడ్డు మీద పోతున్న రిక్షా పిలిచి ఎక్కాడు.

కృష్ణ రెండడుగులు వేసి జేబులోంచి కాగితం తీసుకుని నీరజ ఇంటి అడ్రెసు మరో సారి చదువు కుని జేబులో పెట్టుకున్నాడు.

నీరజ అడ్రెసు ఇస్తూ తన చెల్లెలు లత — "అన్నయ్యా నీరజ ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు రాయడం లేదు, కారణం తెలుసుకో" అంటూ వ్రాసింది.

ఆ విషయం జ్ఞాపకం వచ్చి కృష్ణ నవ్వుకున్నాడు.

ఎందుకేమిటి? సంసారంలో పడిన అమ్మాయికి భర్త తప్ప మరో ప్రపంచం కనబడదు. తన చెల్లెలు మాత్రం పెళ్ళయ్యాక తన కెన్ని ఉత్తరాలు వ్రాసింది: ఒకటో, రెండో. నీరజా అంతే.

నీరజ ...

నీరజని చూసి రెండేళ్ళవుతోంది. పెళ్ళయి కాపరాని కెళుతున్నప్పుడు అమ్మతో చెప్పడానికి తమ ఇంటికి వచ్చింది. అప్పటి నీరజ రూపం తన కింకా కళ్ళలో మెదులుతోంది.

వంగపువ్వు రంగు పట్టుచీర కట్టుకుంది. తలలో అర విచ్చిన మల్లెలు. మెడలో పసుపుతాడు. నల్ల పూసలు.

అసలే అందంగా ఉండే నీరజ ఆ అలంకరణలో ఇంకా మెరిసిపోయింది. అయిదు నిమిషాలుమాత్రం కూర్చుని వెళ్ళిపోయింది. వెళ్ళేముందు తన దగ్గరి కొచ్చి— "వెళ్ళొస్తానండీ! ఎప్పుడైనా మా ఇంటికి రండి" అని అంది.

అంతే ...

మళ్ళీ ఇన్నాళ్ళకి నీరజని చూడబోతున్నాడు. నీరజకి తను గుర్తుంటాడా? లేక వెళ్ళగానే 'ఎవరు మీరు?' అని అడుగుతుందా? పోనీ అడుగనీ. ఆమె తనని మరిచిపోయినా ఫర్వాలేదు. ఒక్కసారి నీరజని చూస్తే చాలు. అందమైన ముఖాన్నీ, నీళ్ళలో చేపల్లా కదలాడే ఆ కళ్ళనీ ...

"ఆటో కావాలా సార్!" ఆలోచనా స్రవంతికి బ్రేక్ పడింది.

పైన ఎండ మాడుస్తోంది.

కృష్ణ ఆటో ఎక్కి అడ్రెసు చెప్పాడు. పది నిమిషాల్లో ఒక డాబా ముందు ఆగింది ఆటో.

అడ్రసు మరోసారి చూసుకుని అదే నీరజఇల్లు అని రూఢి చేసుకున్నాడు.

ఆటోకి డబ్బు లిచ్చేసి గేటు తీసుకుని లోపలి కొచ్చాడు కృష్ణ.

కానీ ఎవరూ కనబడలేదు. ఎవర్ని పిలవాలో? ఎలా పిలవాలో; అర్థం కాక వరండాలోనే నిలబడి పోయాడు.

అయిదు నిమిషాలు గడిచాక గొంతు సవరించుకుని, "ఏమండీ!" అని పిలిచాడు. అలా రెండు మూడు సార్లు పిలిచాక నీరజ బయటి కొచ్చింది.

కృష్ణనుచూసి చటుక్కున కర్టెను చాటుకెళ్ళి "ఎవరు కావాలండీ!" అంది.

"నీరజగా రున్నారా?"

"నేనే నీరజని" అంటూ ఎదురుగా వచ్చింది నీరజ.

ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు కృష్ణ. 'నల్లగా అస్థిపంజరంలా ఉన్న ఈమె నీరజా! నమ్మలేక మళ్ళీ మళ్ళీ చూశాడు.

"మీరు కృష్ణకదూ?"

తనని గుర్తుపట్టినందుకు సంతోషం కలిగింది కృష్ణకి.

"అవునండీ! మిమ్మల్ని చూడాలని వచ్చాను" అన్నాడు కృష్ణ.

"ఎప్పు డొచ్చారు?"

"రాత్రి. హోటల్ 'నీల్‌కమల్'లో దిగాను. నాతో పాటు నా ఫ్రెండ్ కూడా వచ్చాడు!"

కృష్ణని కూర్చోమని చెప్పబోతుండగా లోపల్నించి అత్తగారు "నీరజా! అని పిలిచింది.

ఆ పిలుపు విని నీరజ చిగురుటాకులా వణికి పోయింది.

"వస్తానండి. పని ఉంది. లతని అడిగానని చెపండి. అప్పట్లు మీ రింకా ఉంటారా?''

"ఆఁ! రెండు రోజులు ఉంటాను! మళ్ళీ రేపు వస్తాలెండి."

"అబ్బే! వద్దండి. ఏమనుకోకండి. నా పరిస్థితి మీకు తెలీదు! వస్తాను.'' కంగారుగా అంది.

కృష్ణకు రెండు చేతులూ ఎత్తి నమస్కారం చేసింది.

నీరజ కళ్ళనుండి నీళ్ళు చెంపల మీదికి జలజలా రాలాయి. చటుక్కున వెనుదిరిగి లోపలకు వెళ్ళి పోయింది.

కృష్ణ కొయ్యబారిన ట్లయిపోయాడు.

అతి కష్టం మీద తేరుకుని బయటి కొచ్చాడు.

మనస్సంతా అల్లకల్లోలంగా ఉంది.

'నీరజ ఎందు కలా ఉంది?

అప్పటి అందమంతా ఏమయిపోయింది?

భర్త సరిగా చూడటం లేదా?

లోపలినుంచి ఎవరో పిలవగానే ఎలా వణికి పోయిందో!

పైగా "నా పరిస్థితి మీ కర్థం కాదండి'' అంది.

ఏమిటో ఆ పరిస్థితి!'

ఆలోచనలతో బుర్ర వేడెక్కి పోయింది కృష్ణ కి! నడవలేకపోయాడు.

రోడ్డు మీద పోతున్న రిక్షాని పిలిచి అందులో కూర్చున్నాడు కృష్ణ.

• * • •

"కృష్ణా! అదేమిట్రా అలా ఉన్నావు! ఏవన్నా మస్తీ చేసిందా?''

కంగారుగా ప్రశ్నించాడు విశ్వం.

కృష్ణ మంచం మీద పడుకుని ఉన్నాడు. పెరిగిన గడ్డం, మాసిన బట్టలు, చెదిరిన జుట్టుతో ఎన్నో లంఖణాలు చేసిన వాడిలా ఉన్నాడు.

విశ్వం సూట్‌కేస్ టేబిల్ పైన పెట్టి కృష్ణ పక్కన కూర్చుని నుదుటి మీద చెయ్యి వేశాడు.

"ఒళ్ళు చల్లగానే ఉందే!''

"నా కే రోగం లేదురా.''

ఎర్రగా ఉన్న కృష్ణ కళ్ళలోకి చూస్తూ "మరయితే ఎందు కలా ఉన్నావు!'' అనడిగాడు విశ్వం!

"ఏం లేదు.'' కృష్ణ కళ్ళు దించుకున్నాడు.

విశ్వం హఠాత్తుగా గుర్తు తెచ్చుకుని "నీరజని చూశావా'' అనడిగాడు.

"ఆఁ!''

విశ్వం నవ్వుతూ "మరి చెప్పవే! ఇది విరహ తాపమన్న మాట!'' అన్నాడు.

"ఛ! ఏం మాటల్రా అవి!'' కోపగించుకున్నాడు కృష్ణ.


"అయితే ఏమిటి నీ బాధ!''

విశ్వం ప్రశ్నకు సమాధానంగా దిండు కింద నుంచి ఒక ఉత్తరం తీసి విశ్వం చేతి కిచ్చాడు కృష్ణ.

"ఏమిటిది!''

"చదువు!''

'ప్రేమలేఖా ఏమిటి!' అనుకుంటూ విశ్వం కవరు లోంచి కాగితం తీసి చదవ సాగాడు.




"కృష్ణగారూ!

మీరు ఎంతో దూరం నుండి నన్ను చూడాలని వచ్చారు! కాని మీకు సరైన మర్యాద చేయలేక పోయాను. నా అశక్తతను మన్నించండి! ప్రస్తుతం ఇక్కడ నా పరిస్థితి పంజరంలో చిక్కుకు పోయిన చిలకలా ఉంది! ఇంతకంటే ఏం చెప్పలేను! మిమ్మల్ని చూడగానే పాత రోజులన్నీ ఒక్కసారిగా నా కళ్ళ ముందు కదలాడాయి. మీరు, నేను, లత కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా గడిపిన ఆ రోజులు మళ్ళీ రావు గదా! నా లాటి దురదృష్ట వంతురాలు ఆస లీ లోకంలో ఉండదేమో! చివరగా ఒక్క మాట — నా మీద ఏమాత్రం అభిమానం ఉన్నా మళ్ళీ నన్ను కలవాలని ప్రయత్నించకండి! ఇలా వ్రాయాల్సి వచ్చినందుకు నే నెంత కుమిలి పోతున్నానో ఆ దేవుడికే తెలియాలి! లతను అడిగి నట్లు చెప్పండి. ఉంటాను. సెలవు.

— నీరజ.''

విశ్వం కాగితం మడుస్తూ చిన్నగా నిట్టూర్చాడు.

"కృష్ణా! ఆడవాళ్ళు ఎంత చదువుకున్నా వాళ్ళ పరిస్థితి ఏమీ మారలేదురా!''

కృష్ణ లేచి దిండు నానుకుని కూర్చున్నాడు.

"మిగతా వాళ్ళ సంగతి నా కెందుకురా! నీరజ అటువంటి స్థితిలో ఉందంటే నేను సహించలేకుండా ఉన్నానురా'' అన్నాడు కృష్ణ బాధగా!

"అటువంటి వాళ్ళకు సానుభూతి చూపగలం! అంతకంటే మన మేం చెయ్యగలం!'' అని విశ్వం సిగరెట్ వెలిగించి, కృష్ణ కొకటి ఇవ్వబోయాడు.

"నో, థాంక్స్!''

"ఓహో! తమ రిప్పుడు బాధలో ఉన్నారు గదూ! మరిచే పోయాను!'' అని నవ్వాడు విశ్వం.

కృష్ణ ముఖం ఎర్రబడింది.

"విశ్వం! నీకు నవ్వులాటగా ఉంది కానీ, నీరజని చూస్తే నువ్వూ ఎంతో బాధ పడతావు! నీరజ ఇదివరకటికంటే చాలా చిక్కిపోయింది. ఆ అంద మైన కళ్ళల్లో నీళ్ళు తిరగడం చూసి నా మనస్సెంత విలవిల లాడిపోయిందో నీకు తెలీదు.''

"అర్థమైంది, కృష్ణా! అయితే ఏం చేద్దా మంటావు?''

"నీరజని అక్కణ్ణించి తప్పించాలి.''

"ఒరేయ్, కృష్ణా, నీకేమయినా మతి పోయిందా? సంసారం చేసుకుంటున్న ఆడదాన్ని బయటికి ఈడుస్తావా?''

"విశ్వం! అది సంసారం కాదు, నరకం. ఇంక కొన్నాళ్ళు నీరజ అక్కడుంటే ఏమయిపోతుందో! నీరజని వెంటనే అక్కణ్ణించి తీసుకు వచ్చెయ్యాలి'' అన్నాడు గట్టిగా.

"కృష్ణా! ఆవేశంలో ముందు వెనుకలు ఆలో చించకుండా మాట్లాడుతున్నావు. అసలు మొదట నీరజ ఇష్టం తెలుసుకో.''

"నాన్సెన్స్! నీరజకి అక్కడుండటం ఇష్టం అంటావా?''

"నీకు తెలీదురా ఆడవాళ్ళ సంగతి.''

"కానీ, నీరజ సంగతి నాకు తెలుసు. తప్పనిసరై ఉంటూంది. ఏదారీ లేక ఉంటోంది. అంతే! మనలాటి వాళ్ళెవరైనా అవకాశం ఇస్తే ఆ పంజరం నుండి బయటి కొస్తుంది.''

చెయ్యి చురుక్కుమనడంతో విశ్వం సిగరెట్ ముక్కని యాష్‌ట్రేలో పడేశాడు.

"విశ్వం! నువ్వెలాగైనా నీరజని అక్కణ్ణించి తీసుకువస్తే, నేను ఆమెతో మాట్లాడుతాను.''

"సరే! ఆలోచిస్తాను. ముందొక స్ట్రాంగ్ కాఫీ తెప్పించు'' అన్నాడు విశ్వం.

కృష్ణ బెల్ కొట్టి బాయ్‌ని పిలిచి టిఫినూ, కాఫీ తెప్పించాడు.

"నువ్వూ తీసుకో'' అన్నాడు విశ్వం.

"ఈ విషయం ఏదో తేలేవరకూ నాకేం తిన బుద్ధికావటం లేదు.''

"నీ శపథం బాగానే ఉంది కానీ, ముందు టిఫిను తిను. అసలు నీ వాలకం ఎలా ఉందో అద్దంలో చూసుకున్నావా? నిన్ను చూసిన వాళ్ళు దడుసుకుని

వస్తారు. ముందు టిఫిను తిని ఫ్రెష్‌గా తయారవు. నువ్విలా ఉంటే నాకు ఒక్క ఆలోచన కూడా రాదు. ఇక ఆ తర్వాత నీ ఇష్టం'' అన్నాడు విశ్వం.

కృష్ణ మారుమాట్లాడకుండా టిఫిను ప్లేటు అందుకున్నాడు.

టిఫిను తిన్నాక స్నానం చేసి వచ్చి నీట్‌గా డ్రెస్ చేసుకున్నాడు.

''అమ్మయ్య! ఇప్పుడు హీరోలా ఉన్నావు! సాయంత్రం నీరజని ఇక్కడకు తీసుకొస్తాను.''

''ఎలా?''

''అవన్నీ దేవరహస్యాలు. నువ్వడక్కూడదు, నేను చెప్పకూడదు. నీక్కావలసిందిపనిజరగడం. అంతేనా?''

''అవును, ఇక అడగనులే'' అని ''ఇప్పటికి నా మనసు కుదుట పడిందిరా, విశ్వం'' అని కృష్ణ ఆనందంగా అన్నాడు.

● ● ●

విశ్వం డోర్ కున్న కర్టెన్ తొలగించి, ''నీరజ గారూ! లోపలికి వెళ్ళండి'' అన్నాడు.

నీరజ లోపలికి అడుగు పెడుతూ ''ఆయ నెక్కడ ఉన్నారా?'' అంది.

''ఆఁ!'' అని విశ్వం వెళ్ళిపోయాడు. నీరజ రూమ్ లోపలకు వచ్చింది.

ఎదురుగా సోఫాలో కృష్ణ కనిపించాడు.

నీరజని చూస్తూ కృష్ణ లేచి నిలబడి— ''రా, నీరజా'' అన్నాడు.

కృష్ణని చూసి నీరజ కంగారుపడిపోయింది. కొంగు భుజం చుట్టూ కప్పుకుని ''ఆయనేరి!'' అనడిగింది.

కృష్ణ ఆశ్చర్యపోతూ ''ఎవరూ?'' అన్నాడు.

''ప్రకాష్! ఆయన ఉద్యోగం కోసం రమ్మన్నారని తీసుకొచ్చారు'' అంది నీరజ.

కృష్ణ నవ్వాడు.

''వో! విశ్వం అలా చెప్పాడా?''

''అయితే అదంతా అబద్ధమా?''

''అవును! మిమ్మల్ని ఇక్కడకు తీసుకురావడానికి విశ్వం ఆడిన నాటకం.''

నీరజ ముఖం కోపంతో ఎర్రబడింది. ''మీ రిటువంటి వా రనుకోలేదు. నేను వెడుతున్నాను.'' కఠినంగా అంది.

''నీరజా! నేను దుర్మార్గుడిని కాను. నే నెందు కిలా చేశానో చెపుతాను. ఒక్క అయిదు నిమిషాలు ఉండండి. ప్లీజ్!'' కృష్ణ అర్థించాడు.

నీరజ కాదనలేక పోయింది.

''నీరజా! అలా కూర్చోండి!''

నీరజ సోఫాలో కూర్చుంది.

''నీరజా! నేను చెప్పే విషయాలు పూర్తిగా వినండి. మీకు నచ్చకపోయినా మధ్యలో కోపగించు కుని వెళ్ళిపోకండి.''

నీరజ 'అలాగే' అన్నట్లు తలూపింది.

కృష్ణ కిటికీ దగ్గర నిలబడి బయటికి చూస్తూ చెప్పసాగాడు.

''నీరజా! అప్పుడు నేను డాక్టర్ చివరి సంవ త్సరం చదువుతున్నాను. మా చెల్లెలు లత ఒక రోజు మిమ్మల్ని నా దగ్గరికి తీసుకొచ్చి 'నా ఫ్రెండు నీరజ' అంటూ పరిచయం చేసింది. అందంగా, సన్నజాజి మొగ్గలా ఉన్న మిమ్మల్ని చూడగానే నా మనస్సు చలించింది. మెడికల్ కాలేజీలో నేను రోజూ ఎంతో మంది అమ్మాయిల్ని చూస్తుంటాను. కానీ నా మన సెప్పుడూ అలా స్పందించలేదు. ఆ క్షణం నుంచీ మిమ్మల్ని నా మనస్సులో నిలుపుకుని, ఆరాధించాను. మీరు తరుచూ మా ఇంటికి వస్తుండే వారు. మన ముగ్గురం కూర్చుని ఎన్నెన్నో కబుర్లు చెప్పుకునే వాళ్ళం. అప్పుడప్పుడు సినిమాలకి, షికార్లకి వెడుతుండేవాళ్ళం. మీరు రాని రోజు నాకు పిచ్చెక్కి నట్లుగా ఉండేది. నా హౌస్ సర్జెన్సీ అయిపోగానే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవా లనుకున్నాను. కాని నేను హౌస్ సర్జెన్సీ చేస్తుండగా మీకు పెళ్ళి అనే వార్త తీసుకొచ్చింది లత! ఆ రోజు నే నెంత కుమిలిపోయానో చెప్పలేను. నా దురదృష్టానికి నిందించుకుంటూ, మీరు సుఖంగా ఉంటే అదే చాలనుకున్నాను. మీకు పెళ్ళయి వెళ్ళిపోయారు.

ఇక నేను అక్కడ ఉండలేక మిలిటరీ డాక్టరుగా వెళ్ళిపోయాను. కాని ప్రతి క్షణం మీరే జ్ఞాపకం వస్తుండే వారు. ఏ అందమైన దృశ్యాన్ని చూసినా, ఏ మధురమైన పాట విన్నా మీరే గుర్తుకు వచ్చే వారు. అమ్మ పెళ్ళి చేసుకోమని పోరు పెడుతున్నా మిమ్మల్ని మరిచిపోలేక జీవితంలో పెళ్ళి మాటే తలపెట్ట కూడ దనుకున్నాను.

రెండేళ్ళ తర్వాత ఇప్పుడు ఆంధ్రాకి వచ్చాను. మిమ్మల్ని చూడాలని మీ ఇంటి కొచ్చాను.''

కృష్ణ క్షణం ఆగాడు.

నీరజ వూపిరి బిగపట్టుకుని వింటోంది.

''మీ పరిస్థితి చూశాక నే నెంత బాధపడ్డానో మీకు తెలీదు! నీరజా! నా ప్రాణానికి ప్రాణమైన మీరు అలా దుఃఖిస్తూ ఆ నరకంలో ఉండటం నేను సహించలేను. మీ రా ఇంట్లోంచి వచ్చెయ్యండి. మీకు మంచి భవిష్యత్తు చూపిస్తాను. నా మాట నమ్మండి.'' ఆవేశంగా అన్నాడు కృష్ణ.

నీరజ నిర్ఘాంతపోయి చూస్తోంది.

''నీరజా! భర్త ఎటువంటివాడైనా భరిస్తూ, పాడి అడుగులకు మడుగులొత్తే పాతకాలం పోయింది. భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండి,పరస్పరం గౌరవించు కుంటూ, అభిమానించుకుంటూ ఉంటేనే జీవితం హాయిగా సాగుతుంది కానీ, లేకపోతే దుర్భరం అయి పోతుంది. నీరజా! మీరూ చదువుకున్నారు గదా! ఆలోచించండి. భర్త దౌర్జన్యానికి తలవంచి అక్కడే పడుండాల్సిన అవసరం మీ కే ముంది? అతడు లేక పోతే బ్రతకలేరా? మీకు నేను ఆధారం కల్పిస్తాను.''

నీరజ దీనికీ సమాధానం చెప్పలేదు.

తలవంచుకుని కూర్చుంది.

కృష్ణ నీరజవేపు తిరిగాడు.

''నీరజా! మీ సుకుమారమైన శరీరం కష్ట పడుతూంటే చూడలేనండీ! మీ అందమైన కళ్ళలో తళతళలే కానీ కన్నీరు ఉండకూడదు. మీ లేత పెదవులపై చిరునవ్వుకే కాని విచారానికి స్థానం కాకూడదు.''

నీరజ ముఖం ఎర్రబడటం గమనించి—''నీరజా! నా మనసులో ఉన్నది చెప్పాను. ఏమనుకోకండి! ఇటు వంటి విషయాల్లో ముందడుగు వెయ్యాలంటే చాలా ధైర్యం, ఆత్మ విశ్వాసం కావాలి. నేనేదో మీరు ఆనందంగా ఉండాలనే ఆవేశంలో చెపుతున్నాను. మీ ఇష్టాయిష్టా లేమిటో నాకు తెలీవు.ఇందులో బలవంతం ఏమీ లేదు. మీకు అక్కడే బావుంటే వెళ్ళిపోండి! మా విశ్వం మళ్ళీ ఇంకో నాటకం ఆడి జాగ్రత్తగా మీ ఇంట్లో దింపి వస్తాడు. ఆలోచించుకోండి! తొందరలేదు'' అంటూ కిటికీవేపు తిరిగి బయటికి చూడసాగాడు కృష్ణ.

నీరజ ఆశ్చర్యం నుండి తేరుకోలేకపోతోంది. 'ఇది కలా! నిజమా! తన ఎదురుగా ఉన్న ఈ వ్యక్తి తనని ప్రేమించాడా? మనసులో నిలుపుకుని ఆరాధించాడా? ఎంత విచిత్రం!

లత ఫైనల్ ఇయర్‌లో తను కాలేజీలో చేరింది. అప్పుడే ఆమెతో స్నేహం కలిసింది తనకు. అప్ప ట్నుంచీ దాదాపు సంవత్సరం పైన తాము ముగ్గురూ తరుచూ కలుసుకునేవారు.

కాని కృష్ణ ఒక్కనాడైనా తన మనస్సు విప్పి చెప్పలేదు. కనీసం ఆ విధంగా ప్రవర్తించను కూడా లేదు.

అతని రూపం, మాటలు అప్పుడప్పుడు తన మనసులో సంచలనం కలిగించేవి.

కాని, తను వెంటనే తన మనసుని అదుపులోకి తెచ్చుకునేది. అతడు సూచనగా అయినా తన మనసు లోని మాట చెప్పి ఉంటే ఎంత బాగుండేది! ఈ పాటికి తనెంతో హాయిగా జీవిస్తూ ఉండేది. అయినా ఇప్పుడు మాత్రం ఏమయింది? అతడు తనకు అవకాశ మిస్తున్నాడు.

తను దాన్ని ఉపయోగించుకుంటే ... ఇన్నాళ్ళూ ఇటువంటి ఆధారం కోసమే కదా ఎదురుచూసింది.

తన వాళ్ళెవరూ తనని ఇలా ఆరాధించలేదనేగా బాధపడింది/ ఇప్పుడు ఇతడు తనంత తాను చేయూత ఇస్తా నంటున్నాడు.

తను దాన్ని అందుకోవాలి.

ప్రకాష్‌తో గడిపిన ఈ రెండేళ్ళ జీవితం లోనూ కష్టాలు, కన్నీళ్ళే తప్ప ఏ అనుభూతినీ, అనుభవాన్నీ పొందలేదు.

మోడులాటి ఆ జీవితా న్నిక తను గడపలేదు. ఆ నరక బాధ తను అనుభవించలేదు.

ఎవ రేమనుకున్నా తనకు భయం లేదు. తనకు సంఘం కంటే జీవితం ముఖ్యం!

తనా పంజరంలోంచిబయటికి వస్తుంది. కృష్ణ తో పాటు హాయిగా వినువీధిలో ఎగిరి పోతుంది.

కృష్ణ తనని మోసం చేస్తాడా? ఊహూఁ! కృష్ణ అటువంటి వాడు కాదు. ఒకవేళ మోసపోయినా నష్టం లేదు.

ఏ అనుభవమూ లేకుండా నిస్సారంగా జీవితం గడిపేకంటే వెయ్యిసార్లు మోసపోవడం మంచిది!

కోరి వచ్చిన ఈ అవకాశాన్ని, తలుపు తట్టి పిలు స్తున్న ఈ అదృష్టాన్ని వదులుకోకూడదు.'

అలా నిర్ణయం చేసుకోగానే నీరజ మనస్సు ప్రశాంతంగా అయింది.

'కృష్ణా! ఇన్నాళ్ళకి నాకు విముక్తిని ప్రసాదిం చారు!' తృప్తిగా అనుకుని సోఫాలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది నీరజ! *